ప్రజాశక్తి

ఆదివారం 22 అక్టోబర్ 2023 8 పేజీలు ఎన్‌టిఆర్ కృష్ణా

నేటి అలంకరణ

ఈ చలానా కుంభకోణంపై సమగ్ర విచారణ

- ఆటో కార్మికుల సమావేశంలో బాబూరావు డిమాండ్

6లో

పోలీసు అమరవీరులకు నివాళులర్పిస్తున్న సిఎం జగన్, హోం మంత్రి వనిత,

పోలీసు అమరులకు నివాళి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం శనివారం జరిగింది. రాష్ట్ర సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, హోమ్ మంత్రి తానేటి వనిత, చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి, డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పోలీసుల నుంచి సిఎం గౌరవ వందనం స్వీకరించారు. ముందుగా పోలీసుల త్యాగాలను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పోలీసు కమిషనర్ క్రాంతిరాణా టాటా, డిసిపి విశాల్‌గున్ని, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, కొక్కిలిగడ్డ రక్షణనిధి, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, దేవినేని అవినాష్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, పోలీస్ కుటుంబాలు, సిబ్బంది పాల్గొన్నారు.

● అతితక్కువ డౌన్‌పేమెంట్ ● స్పాట్ ఎక్స్ఛేంజ్ ● స్పాట్ డెలివరీ ● స్పాట్ అప్రూవల్

వరుణ్ బజాజ్ విజయవాడ : ఎమ్.జి.రోడ్ ✆ 98851 80282, 99663 83555

Simha Motors Pvt. Ltd.

Ramchandra Nagar,
Opp. NTR Health University,
VIJAYAWADA. GUNTUR
Cell: 8688836533, 8688836566

దసరా ఉత్సవాల్లో సమన్వయ లోపం ...6లో

క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభం ...8లో

'డీజిల్' గోల్‌మాల్

- మత్స్యకార సహకార బంకులో 2,900 లీటర్ల కొరత
- నాలుగు నెలలుగా మూత
- ఆందోళనలో సోనా బోట్ల యజమానులు

మూతబడిన డీజిల్ ఆయిల్ బంక్

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల సహకార సంఘముల సమాఖ్య లిమిటెడ్ (ఎఎఫ్‌సిఓఎఫ్)కి చెందిన గిలకలదిండి ఆయిల్ బంక్‌లో డీజిల్ గోల్‌మాల్ అయింది. 2,900 లీటర్ల కొరతను అధికారులు గుర్తించారు. రికవరీ ప్రాసెస్ పూర్తవ్వక ముందే బంకును టిప్పర్ ఢీకొనడంతో డీజిల్ బంకు పైపులు ధ్వంసం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే నాలుగు నెలలుగా డీజిల్ బంకును పూర్తిగా మూసేశారు. సముద్రంలో వేటకు వెళ్లే సోనా బోట్లకు రాయితీ డీజిల్ కొట్టించుకోవడం సమస్యగా మారిందని బోటు యజమానులు ఆందోళనకు గురవుతున్నారు.

మచిలీపట్నం గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ వద్ద 85కు పైగా సోనా బోట్లు రిజిస్టర్ అయి ఉన్నాయి. ఒక్కో బోటుకు నెలకు ఐదు వేల లీటర్లు డీజిల్ వినియోగిస్తారు. ఈ మొత్తంలో మూడు వేల లీటర్ల డీజిల్‌ను ప్రభుత్వం రాయితీపై ఇస్తుంది. ఒక్కో లీటరు డీజిల్‌పై తొమ్మిది రూపాయలు రాయితీ ఉంటుంది. హార్బర్ దగ్గరు మూతపడిన డీజిల్ బంకులో మాత్రమే (మిగతా 6లో)

8వ వార్షికోత్సవము

విజయదశమి నాడు ప్రారంభమై, వేలాది మంది నమ్మకాన్ని కర్తవ్యంగా స్వీకరించి, నిబద్ధతతో నిర్వహించి, లక్షలాది మంది మనసులని గెలిచే దిశగా మమ్మల్ని ప్రోత్సహిస్తున్న మా ప్రియమైన కస్టమర్లకు, మార్కెటింగ్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఎనిమిదవ వార్షికోత్సవ మరియు విజయదశమి శుభాకాంక్షలు.

మీ
గల్లా రామచంద్రరావు
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

Ongoing Projects

URBAN PROJECTS: Sri Bhramara APEX HEIGHTS Life at its best, Gudavalli, Vijayawada | SRI BHRAMARA REGAL CITY Live Royal @Poranki, Vijayawada | Bhramara's Paradise @ Edupugallu, Vijayawada | Ramachandra Township Royal Living at its finest | Sri Bhramara BANKERS' COLONY @Gangur, Vijayawada

PURA PROJECTS: Zenith City @వినుకొండ Luxury Residential Project విల్లాస్, హౌసెస్, ఓపెన్ ప్లాట్స్ | Sri Bhramara Brundhavan Kanigiri, Prakasam Dist. | Sri Bhramara's GROWTH CITY Let the life bloom మేదరమెట్ల, ప్రకాశం జిల్లా | SRI BHRAMARA vertex Paradise in Lime City @Piduguralla

శ్రీ భ్రమర టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్: 1వ అంతస్తు, ఎపిఎస్ఎఫ్‌సి భవన్, ఇండస్ట్రియల్ పార్క్, గోరంట్ల, గుంటూరు
కార్పొరేట్ ఆఫీస్: విష్ణు నిలయం, డోర్ నెం. 59ఎ-15-33, విజయవాడ

గుంటూరు | కృష్ణ | ఎన్.టి.ఆర్ | బాపట్ల | పల్నాడు | ప్రకాశం www.sribhramara.com | Follow us:

GreenfmcAdvertising.com

ప్రజా కోర్టులో బిజెపికి శిక్ష తప్పదు

...వార్త 5లో

విజయదశమి శుభాకాంక్షలతో...

విజయదశమి సందర్భంగా
విజయవాడ కనకదుర్గమ్మ భక్తులకు,
నగర పజానీకానికి, విఎంసి అధికారులకు,
ఉద్యోగులకు శుభాకాంక్షలతో..

బమ్మిడి శ్రీనివాసరావు
మేనేజర్, విఎంసి
నగరపాలక సంస్థ, విజయవాడ

గుణదల ఫ్లైఓవర్ నిర్మించకుంటే ఉద్యమం

మాట్లాడుతున్న బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : గుణదల ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై ప్రభుత్వం స్పం దించి, నిర్మాణా నికి అవస రమైన నిధులను విడుదల చేసి, పనులు ప్రారం భించాలని లేనట్లయితే ఉద్యమాన్ని ఉధతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు హెచ్చరించారు. గుణదల ప్రాంతంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని కోరుతూ సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర జరిగింది. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. విజ్ఞాపన పత్రాలను పూర్తి చేశారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి సాధన కోసం మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజలను చైతన్య పరిచారు.ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ...గుణదల ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, తక్షణమే పనులు ప్రారంభించాలని కోరుతూ ఈనెల 26న నిర్వహించే మహా ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గుణదల ఫ్లైఓవర్ నిర్మాణపు శిలాఫలకం వేసి 14 సంవత్సరాలు గడిచినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. వైసిపి ప్రభుత్వ ఈ నాలుగున్నర సంవత్సరాలలో తట్టెడు మట్టి కూడా వేయని అసమర్ధ ప్రభుత్వం, చేతగాని శాసనసభ్యులు మల్లాది విష్ణు అని తీవ్రంగా మండిపడ్డారు. శిలాఫలకం వేసి 5360 రోజులు పూర్తయిందన్నారు. స్థానికులందరూ బ్రిడ్జి సాధనా కమిటీ ఏర్పాటు చేసుకున్నారన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఉద్యమ బాట చేపట్టారన్నారు. ఈ ఆందోళనకు సిపిఎం పూర్తి మద్దతును ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు షకీలా, గోవిందు, ఆదిబాబు, రవి, మల్లయ్య పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరి సభను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : అసమానతలు లేని అభివృద్ధి కోసం వచ్చే నెల 16న విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి 'ప్రజా రక్షణ భేరి' సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ కోరారు. స్థానిక రాణిగారితోట గుంటూరు బాపనయ్య భవన్‌లో శనివారం ప్రజారక్షణభేరి కార్యక్రమం విజయవంతం కోరుతూ పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యాయని అన్నారు. పన్నుల బాదుడుతో పాటు ధరా భారాలతో ప్రజల జీవితాలతో ఈ ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయని అన్నారు. ముందుగా అమరవీరుల చిత్రపటాలకు కాశీనాథ్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి చంద్రశేఖర్, వరప్రసాద్, కె ఆదామ్, కె వెంకటేశ్వరరావు, మోహన్‌రావు, డివైఎఫ్‌ఐ నాయకులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ పిచ్చిరెడ్డికి ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - గంపలగూడెం: స్థానిక ఎంపిడిఒగా పనిచేస్తున్న యరమల పిచ్చిరెడ్డికి ఉద్యో గోన్నతి లభించింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందాయి. పిచ్చిరెడ్డి విజయవాడ డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి (డిఎల్డిఒ)గా, నియామక మయ్యారు. పంచా యతీ రాజ్ కమిషన రేట్ కార్యాలయం విజయ వాడలో ఇకనుండి సేవలందిం చనున్నారు.

కారు ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - మైలవరం : కారు ఢీ కొనడంతో మతిస్థిమితం లేని వద్ధుడు మతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం మండలంలోని పుల్లూరు సెంటర్ సమీపంలో జరిగింది. వివరాలు ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఎరుపాలెం మండలం కాస్వారానికి చెందిన రాయల నాగేశ్వరరావు (70) రెండేళ్లుగా మతిస్థిమితం లేకపోవడంతో ఊరూరు తిరుగుతూ జీవిస్తున్నాడు. ఈ నేపథ్యంలో పుల్లూరు సమీపంలోని దాసులపాలెం రోడ్డు వద్ద నడుచుకుంటూ వెళ్తుండగా విజయవాడ నుండి తిరువూరు వెళ్తున్న కారు ఢీకొనడంతో నాగేశ్వరరావు అక్కడకక్కడే మతి చెందాడు.

కార్మికులందరికీ బోనస్ ఇవ్వాలి

బోనస్‌లివ్వాలని డిమాండ్ చేస్తున్న కార్మికులు, సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : విటిపిఎస్ పాత గేటు వద్ద శనివారం బోనస్ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని విటిపిఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రెసిడెంట్ వేముల నాగరాజు, కోశాధికారి ఎస్ కె.రెహమతుల్లా, కమిటీ సభ్యులు ఒ.నరసింహారావు నిర్వహించారు. దసరా సందర్భంగా విటిపిఎస్ కాంట్రాక్ట్ కార్మికులకు, ఫీస్ రేటు కార్మికులందరికీ బోనస్ ఇవ్వాలని సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనస్ చట్టం 1965 ప్రకారం ప్రతి కంపెనీలోని పర్మినెంట్ క్యాజువల్ కాంట్రాక్ట్ కార్మికులందరికీ యాజమాన్యాలు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. బోనస్ అనేది వాయిదా పడిన వేతనం సెక్షన్ 31 ప్రకారం బోనస్ హక్కుగా ప్రతి కార్మికుడు పొందొచ్చన్నారు. లాభనష్టాలతో నిమిత్తం లేకుండా యాజమాన్యాలు బోనస్ చెల్లించాలి. నష్టాలు వచ్చినా కనీసం బోనస్‌ను నెల జీతం (8.33శాతం) చెల్లించాలన్నారు. ఉత్పత్తి లాభాల్లో కార్మికుల వాటా కూడా ఉంటుందన్నారు. కనుక లాభాలు వచ్చిన కంపెనీలు 20 శాతం వరకు బోనస్ చెల్లించాలన్నారు. లాభనష్టాల బ్యాలెన్స్ షీటు డిమాండ్ చేసే హక్కు యూనియన్లకు ఉంటుందన్నారు. కార్మిక శాఖ అధికారుల సమక్షంలో వారికి వచ్చిన లాభాలలో 66శా బోనస్‌గా ఎలో కబుల్ ద్వారా (సర్ ప్లస్) (కేటాయించదగిన వాస్తవ మిగులు) చెల్లించాలన్నారు. బోనస్ చెల్లింపునకు కాంట్రాక్ట్, పర్మినెంట్ అనే తేడా లేదు. స్త్రీ పురుషులనే వివక్ష లేదన్నారు. 21 వేలు లోపు జీతం ఉన్న వారందరికీ చట్టం వర్తిస్తుందన్నారు.

విస్సన్నపేటను కరువు మండలంగా ప్రకటించాలి

పొలాలను పరిశీలిస్తున్న నాయకులు

విస్సన్నపేట : మండలాన్ని కరువు ప్రాంతంగా గుర్తించాలని, రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని పంట పొలాల్లో పరిశీలించి సిపిఎం నిరసన వ్యక్తం చేశారు. ప్రతి రైతుకు ఎకరానికి 35,000 చొప్పున, కౌలు రైతులు కూడా గుర్తించి వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు తెలిపారు. సిపిఎం, కెవిపిఎస్ జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం మాట్లాడుతూ పంట పొలాలకు నీరు అందించడానికి ఉపయోగపడే పంట కాలువలను జాతీయ ఉపాధి హామీ పథకం కింద బాగు చేసి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని వేలాది ఎకరాలు వర్షాధారం లేకపోవడం వలన పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు తీవ్ర నష్టాల బారిన పడ్డారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నిర్వహించి రైతులకు సరైన నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డిసెంబర్ నాగరాజు, సిపిఎం జిల్లా నాయకులు మేకల జ్ఞానరత్నం, మండల నాయకులు పులిబల్ల.ఏడుకొండలు, కార్యవర్గ సభ్యులుగద్దల రామకష్ణ, నక్క చిట్టిబాబు రైతులు పాల్గొన్నారు.

ముగిసిన విజ్ఞాన శిబిరాలు

చిత్తరంజన్ గ్రేడ్-2 గ్రంథాలయంలో

గవర్నరుపేటలోని గ్రంథాలయంలో

సత్యనారాయణపురం : చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణపురంలో వారం రోజులుగా దసరా సెలవుల సందర్భంగా నిర్వహించబడుతున్న విజ్ఞాన శిబిరాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ తెలుగు లెక్చరర్ బి.సరస్వతి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పుస్తకపఠనం అలవర్చుకోవాలని విజ్ఞాన సముపార్జనకు ఇది ఏంతో ఉపకరిస్తుందని అన్నారు. రిటైర్డ్ సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించే ఆధునిక దేవాలయాలు అన్నారు. విద్యా వేత్త బి.వినోద్ కుమార్, గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే 'విజ్ఞానంపై జిజ్ఞాస పెరగాలని' చిన్న తనం నుంచే గ్రంథాలయాల్లో అడుగు పెడితే విజ్ఞాన సముపార్జన అందివస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్స్, గ్రంథాలయ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు, పేరెంట్స్ పాల్గొన్నారు. **గవర్నర్ పేట :** ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో నిర్వహించిన దసరా సెలవుల శిబిరాలు శనివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కష్ణ జిల్లా సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ పాల్గొని మాట్లాడారు. సెలవుల్లో విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలతో విజ్ఞానం, ఆటలతో వినోదం పొందటం సంతోషమన్నారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.దుర్గా ప్రసాద్, ఈ - లైబ్రరీ తెలంగాణ, డా.రవి కుమార్ తెలంగాణ లైబ్రరీ అసోసియేషన్, ప్రభుత్వ కళాశాల లైబ్రేరియన్, పి.నాగరాజు ప్రభుత్వ కళాశాల లైబ్రేరియన్,తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ అధికారి కె.రమాదేవి, సిబ్బంది వై.ధనలక్ష్మి, కె.రాంబాబు, జె.శంకర్ పాల్గొన్నారు.

ఎముకల సాంద్రతకు జాగ్రత్తలు తీసుకోవాలి

మాట్లాడుతున్న డాక్టర్ ఎం.పావని

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : "శాశ్వతంగా బహిష్టులు ఆగిపోయిన మహిళల్లో ఎముకలు చాలా త్వరితంగా బొలుసుగా మారతాయని, ఎముకలు బొలుసుగా మారకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యం పదిలంగా ఉంటుంది" అని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎమ్. పావని పేర్కొన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె "ఎముకల బొలుసు వ్యాధి" అంశంపై ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ స్త్రీలల్లో శాశ్వతంగా బహిష్టులు ఆగిపోయిన పరిస్థితిని మెనోపాజ్ అంటారన్నారు. మెనోపాజ్ వచ్చిన స్త్రీలల్లో ఓవరీస్ సరిగ్గా పనిచేయడం మానేస్తాయని, దాని నుంచి ఉత్పత్తి అయ్యే ఈస్ట్రోజన్ హార్మోను బాగా తగ్గిపోతుందని, దాని వల్ల ఆస్టియోపోరోసిస్ పరిస్థితి నెలకొంటుందని అన్నారు. మెనోపాజ్ ఉన్న 50సంవత్సరాలు దాటినవారిలో ఎముకలు బొలుసుగా మారడం ఎక్కువన్నారు. ఈస్ట్రోజన్ హార్మోను లోపం వల్లనే కాల్షియం ఎముకలకి పటిష్టత చేకూర్చలేకపోతుందని అన్నారు. దానివల్ల ఎముకలు బొలుసుగా మారతాయన్నారు. దీంతోపాటు విటమిన్ డి లోపం కూడా కారణం అన్నారు. మెనోపాజ్ వచ్చిన మహిళ రోజూ కొంతసేపు ఎండలో నడవడం, వ్యాయామం చేయడం అవసరం అన్నారు. కాల్షియం ఎక్కువుగా ఉండే ఆహార పదార్థాలని తీసుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ మారు వందన సమర్పణ చేశారు. సభలోని పలువురు ప్రశ్నలడిగి సందేహ నివృత్తి చేసుకున్నారు.

విద్యుత్ షాక్‌తో మేస్త్రి మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో శనివారం డాబాపై పిట్ట గోడ కడుతుండగా ప్రమాదవశాత్తూ పైన ఉన్న కరెంట్ తీగలు తగలడంతో అమరబోయిన నాగరాజు (30) కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే మతి చెందాడు. మతుడు నాగరాజు స్వస్థలం తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం రెడ్లకుంట గ్రామం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

హెచ్‌ఎంకు సన్మానం

అజిత్ సింగ్‌నగర్ : ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రథమ సదస్సు అధ్యక్షులు బలివాడ ధనుంజయరావు అధ్యక్షతన ఎ.పి.టి.ఎఫ్. కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ షేక్ సుభానీ మాట్లాడుతూ అన్ని వత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వత్తి ఉత్తమమైనదని అన్నారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎమ్.కే.బెగ్ మునిసిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు 30 సంవత్సరాలు సర్వీసును పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్.ఎస్.ఇమామ్ బాషాను సన్మానించారు.

మానసిక సమస్యలపై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : రోజు రోజుకూ ఒత్తిడి కారణంగా మానసిక సమస్యలు పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ ఒత్తిడి లేకుండా ఉండాల్సిన అవసరం ఉందని ఐటిసి బిజినెస్ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సమీర్ సత్పతి అన్నారు. మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నగరంలోని ఐటిసి కార్యాలయం నందు అవగాహనా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా సమీర్ మాట్లాడుతూ ముఖ్యంగా యువత ఎక్కువ మంది మానసికంగా ఆందోళనకు గురవుతున్నారన్నారు. మానసిక సమస్యలపై అవగాహన కల్పించేందుకు ఐటిసి సంస్థ గత మూడు సంవత్సరాలుగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

'ఫ్లాట్‌ఫామ్ 65' వార్షికోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని ఫ్లాట్ ఫామ్ 65 ట్రైన్ రెస్టారెంట్ రెండవ వార్షికోత్సవ వేడుకలు శనివారం బెంజ్ సర్కిల్ వద్ద గల హొటల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గుణదల లోని మడోన్నా హై స్కూల్ ఫర్ ది డెఫ్ విద్యార్థులతో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ కార్పొరేట్ మనేజర్ శ్రీకాంత్ బండారు,వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ గోపిసెట్టి,మణిపాల్ హాస్పిటల్ వైద్యులు డాక్టరు సి. హెచ్.మనోజ్ కుమార్,రెస్టారెంట్ మేనేజింగ్ డైరెక్టర్ సద్గుణ పాల్గొన్నారు.

చర్మ సంరక్షణకు ప్రాధాన్యత

ప్రముఖ వెల్‌నెస్ బ్రాండ్‌లలో ఒకటైన హిమాలయ కంపెనీ అందమైన చర్మం కోసం ఆయుర్వేద శాండల్ గ్లో సోప్‌ను రూపొందించినట్లు సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి సుబ్రహ్మనియన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగానే చర్మ సంరక్షణకు తమ సంస్థ పలు ఉత్పత్తులను తీసుకువస్తుందని తెలిపారు.

రికార్డు స్థాయిలో 'జాగ్వార్' విక్రయాలు

2023-24 ఆర్థిక సంవత్సరంలో జాగ్వార్ ల్యాండ్ రోవర్ (జెఎస్ఆర్) అమ్మకాల్లో రికార్డు సాధించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజన్ .ఎ.ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 2356 యూనిట్లు సేల్స్‌లో రికార్డు నమోదవ్వగా, గత ఏడాది 22-23 ఏప్రియల్, సెప్టెంబరు కాలంలో 1194 యూనిట్లు విక్రయించినట్లు తెలిపారు.

గర్భిణులకు పౌష్టికాహార కిట్‌లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 40వ డివిజన్ విజేత పబ్లిక్‌స్కూల్‌లో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును మాజీ మంత్రి వర్యులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల అంజనేయ రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ,డైరెక్టర్లు ,పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

గుడ్లవల్లేరు మండలంలో...

ఉయ్యూరులో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : సమాజంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహించే పోలీసులకు ప్రజలు సహకరించాలని ఉయ్యూరు పట్టణ ఎస్సై జి.వాసు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో నిర్వహించిన సంస్మరణ శాంతి ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ పట్టణ పోలీస్ స్టేషన్, మసీదు సెంటర్ నుండి వెంకటేశ్వర టాకీస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం పోలీసు అమరవీరుల స్థూప చిత్రపటం వద్ద క్లబ్ అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్ జిల్లా ట్రెజరర్ నూకల సాం బశివరావుతో కలిసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విధినిర్వహణలో ఎందరో పోలీసులు అమరులయ్యారని, ఎన్ని ఇబ్బందులు, ఏరకమైన ఒత్తిడిలు ఎదురైన నా ప్రజలకు శాఖా పరంగా సేవలందించేందుకు కషి చేస్తున్నామన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడ అభినందనీయమన్నారు. ఏఎస్ఐ వసంతరావు, క్లబ్ కార్యదర్శి నల్లా శ్రీనివాస్, ట్రెజరర్ కిషోర్, జోనల్ చైర్ పర్సన్ ఎస్. రామసత్యకిషోర్, దినవహి ప్రసాద్, పొగిరి రాము, వి. కష్ణప్రసాద్, ఏజీ అండ్ఎస్ఓఎన్ కళాశాల ఎన్సీసీ సీనియర్ సుశాంత్, ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పోలీస్ అమరవీరుల దినో త్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విధుల నిర్వహణలో ప్రాణాలర్పించి న పోలీస్ అమరవీరులకు జోహార్లు తెలిపారు. వారి త్యాగాలను విలువ కట్టలేమని వారి త్యాగాలు స్థిర స్థాయిగా నిలిచి ఉంటాయని అన్నారు. ప్రధాన సెంటర్లో పోలీస్ సిబ్బంది, ఉమెన్ పోలీస్ సిబ్బంది, ర్యాలీ నిర్వహించారు.

భువనేశ్వరికి సర్పంచుల సంఘీభావం

ప్రజాశక్తి-ఉయ్యూరు : రాజకీయ కక్ష సాధింపులో భాగంగా చంద్రబాబునాయుడుపై జగన్మోహన్ రెడ్డి అక్ర మకేసులు పెట్టించి అరెస్టుచేసి రిమాండ్లో పెట్టించడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ పం చాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సర్పంచ్ల సంఘం నాయకులు, సర్పంచ్లు రాజ మహేంద్రవరం తరలివెళ్లారు. ఈసందర్భంగా రాజ మహేం ద్రవరంలో ఉన్న నారాభువనేశ్వరి, నందమూరి రామకష్ణను శు క్రవారం కలసి సంఘీభావం తెలియజేశారు. చంద్రబాబును అక్రమకేసులో ఇరికించి 42 రోజులుగా జైల్లో పెట్టించి జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నాడని, జగన్ ఎన్ని అవినీతి ఆరోపణలు చేసినా ఏతప్పు చేయని ఆయనకు రాష్ట్రప్రజలే కాక ఇతర రాష్ట్రాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారని రాజేంద్రప్రసాద్ అన్నారు. సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీముత్యాలరావు, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షుడు రామకష్ణనాయుడు తదితరులు భువనేశ్వరిని కలసిన వారిలో ఉన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. ఈ శిబిరంలో 30 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 18 మందికి ఆపరేషన్లు అవసరమైనట్లు గుర్తించి వీరికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించి కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు గుడ్లవల్లేరు లైన్స్ క్లబ్ కార్యదర్శి చలసాని శ్రీధర్, సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన యోగా శిక్షణ

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో దసరా సెలవులలో జరిగిన 8రోజుల విశిష్ట యోగ శిక్షణ కార్యక్రమం ముగిసింది. శనివారం ఉదయం లింగవరం ప్రాథమికోన్నత పాఠశాలలో అత్యంత వైభవంగా ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మండలం ఇరువురు మండల విద్యాశాఖ అధికారులు విజయకుమార్, బాలాజీలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. యోగ సాధన కార్యక్రమం తలపెట్టి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఎం.పి. యు.పి. పాఠశాల లింగవరం కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు నాగమల్లేశ్వర రావును అభినందించి సత్కరించారు. అలాగే యోగ శిక్షణ ఇచ్చిన యోగ గురువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్ కుమార్, డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు, టీచర్లు జెస్సీ, సుజాత, ఎంపిటి.సీ శంకరరావు, యోగా గురువులు యోగమిత్ర నవోదయ శ్రీనివాసరావు, మను సేవ సంఘం చందన శ్రీనివాసరావు, గూండా వెంకటేశ్వరరావు, యోగ రంగారావు, అరుణ కుమారి, రాధా తదితరులు పాల్గొన్నారు.

బెజవాడ నాగమల్లేశ్వర రావును సత్కరిస్తున్న దృశ్యం

స్కిల్స్ పై అవగాహన కల్పిస్తున్న రావి సురేష్ బాబు

యువత నైపుణ్యాన్ని పెంచుకోవాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యావంతులైన యువతీ యువకులు చదువుతోపాటు స్కిల్స్ పై అవగాహన పెంచుకోవాలని దేవినేని ఆర్మీ లయన్ రావి సురేష్ బాబు అన్నారు. శనివారం ఉయ్యూరు శివారు నాగన్న గూడెం ఎగినపాడు గ్రామాలలో స్కిల్స్ పై అవగాహన సదస్సులు నిర్వహించారు. యువతీ యువకుల్లో చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగ నియామకాల ప్రక్రియలో స్కిల్స్ లోపంతోనే ఉద్యోగాలు పొందలేకపోతున్నారని స్కిల్స్ పై అవగాహన పెంచుకొని నేటి తరం ముందుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పి నరేంద్ర, పి నరేష్, పీవీ శ్రీనివాసరావు పాల్గొన్నారు

శేషుబాబుకు పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేన అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు బాబుని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ శనివారం సాయంత్రం పరామర్శించారు. అవనిగడ్డ బంద్ సందర్భంగా శేషుబాబును పోలీసులు అరెస్టు చేసి వేరే ప్రాంతానికి తరలించి సాయంత్రం విడుదల చేయడంతో బుద్ధ ప్రసాద్ శేషుబాబు స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించడంతోపాటు శు క్రవారం గాయాలకు గురైన జనసేన మహిళా కార్యకర్తలను కూడా బుద్ధ ప్రసాద్ పరామర్శించి సంఘీభావం తెలిపారు. ధైర్యంతో పోరాడిన శేషుబాబును, వీర మహిళలను అభినందిస్తూ జనసేన పార్టీ వారికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ ప్రవర్తన అమానుషం : జనసేన

మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ప్రవర్తన రౌడీల కన్నా దారుణంగా ఉందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ ఆరోపించారు. శనివారం శేషుబాబును పోలీసులు అరెస్టు చేసి న సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామకష్ణ మాట్లాడారు. వైసీపీ పార్టీ వారి ఆగడాలు మితిమీరిపోయాయని పోలీసుల అండ చూసుకొని అధికార పార్టీ నాయకులు దాడులు పెరిగిపోయాయి అన్నారు. పోలీసులను తమ సొంత సైన్యంగా భావిస్తూ దాడులు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేకి ఓటమి భయం పట్టుకుందని దీనితో మహిళలపై కూడా దాడికి పాల్పడుతున్నారని, ఈ దాడి అమానుషమన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మండలి రాజేష్, మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు మహిళా నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసుల వైఖరి వల్లే బంద్‌కు పిలుపు

• మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైసీపీ పాలనలో పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా అధికార పార్టీ కార్యకర్తలుగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆరోపించారు. శనివారం ఆయన స్వగృహం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం టిడిపి- జనసేన ధర్నా సందర్భంగా పోలీసుల తీరు ఆక్షేపనీయమని అన్నారు. అందుకే శనివారం అవనిగడ్డలో బందుకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా వారికి నివాళులర్పించవలసిన పోలీసులు అవనిగడ్డకు బలగాలను తీసుకువచ్చి బందు జరగనివ్వకుండా వీధిలలో కవాతు నిర్వహించి భయభ్రాంతులకు గురిచేయడం సావాబు కాదన్నారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా మూసివేసిన షాపులను బలవంతంగా చేర్పించడం పోలీసులకు తగదని అన్నారు. అవనిగడ్డలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కోట శ్రీహరి రావు హత్య జరిగి దాదాపు రెండేళ్ళు కావస్తున్న నేరస్తులను ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. ఇటీవల అవనిగడ్డకు చెందిన వ్యక్తి విజయవాడ వద్ద కాలువలో పడి మతి చెందితే ఆ కేసు అది గతి లేదని అన్నారు. వైసిపి ప్రభుత్వం లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం లేకుండా పోతుంది అన్నారు ఇటువంటి పోలీసు వ్యవస్థ కావాలని ప్రజలు కోరుకోవడం లేదని ప్రజలు కావాల్సింది పోలీసు రాజ్యం కాదని ప్రజాస్వామ్య రాజ్యం అని బుద్ధ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేస్తారో కూడా చెప్పలేని అసమర్ధ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టి బాబు మోపిదేవి మండ లం టిడిపి సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు గుగ్గిలం శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బుద్ధ ప్రసాద్

ఐదు లక్షలు విరాళం

ప్రజాశక్తి-హను మాన్ జంక్షన్: బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ కు చెందిన గరికపాటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గరికపాటి శివ శంకర్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని శుక్రవారం రాత్రి మంగళగిరి పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంది చారు. జనసేన పార్టీ కోసం తన వంతుగా 5 లక్షల రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా శివశంకర్ ను పవన్ కళ్యాణ్ అభినందించారు.

పవన్‌కళ్యాణ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న శివశంకర్

వైభవంగా శరన్నవరాత్రులు

నేడు శ్రీ దుర్గాదేవిగా దుర్గమ్మ

గవర్నర్ కార్యాలయ జాయింట్ సెక్రటరీ సూర్యప్రకాష్ దంపతులను సత్కరిస్తున్న దేవస్థానం కమిటీ సభ్యులు

శ్రీ సంతోషిమాతదేవిగా దర్శనమిచ్చిన శ్రీ మహాలక్ష్మి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దసరా శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు దసరా ఉత్సవాల ఏడవరోజైన శనివారం శ్రీ సంతోషిమాత దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచే దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని గవర్నర్ కార్యాలయ జాయింట్ సెక్రెటరీ సూర్య ప్రకాష్ దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం పాలకవర్గం స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువతో సత్కరించారు. అలాగే నగరాల సామాజిక వర్గ ప్రముఖులు, నగరాల ఆశాజ్యోతి బాయన వెంకట్రావు, కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ తదితరులు అమ్మవారిని దర్శించుకోగా వారిని ఆలయ కమిటీ సముచిత రీతిన సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కళావేదికపై నిత్యం సాయంత్రం వేళల్లో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలకు భక్తుల నుండి చక్కటి ఆదరణ లభిస్తోందని చెప్పారు. దసరా ఉత్సవాల కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్, శీరం వెంకట్రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు పాల్గొన్నారు.

శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చారు. శనివారం తెల్లవారుజామున 3 గంటల నుంచి అమ్మవారి దర్శనం కోసం క్యూ లైనులో భక్తులు దర్శనం చేసుకునేందుకు కొండపైకి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి అలంకారాల్లో లలితా త్రిపుర సుందరీ దేవిని శనివారం సుమారు లక్ష మంది వరకూ దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈరోజు కూడా కొద్దిమంది భవానీమాల ధరించి అమ్మవారి దర్శనానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి తరలివచ్చారు. అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయడంతో క్యూ లైన్లన్నీ సాఫీగా ముందుకు సాగాయి. వివిధ స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లు కూడా యాత్రికులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారు.

క్యూ లైన్లలో వేచివున్న యాత్రికులు

అమ్మవారి దర్శనం కోసం వచ్చిన ఎమ్మెల్యే వెలంపల్లి కుటుంబ సభ్యులు

ఎమ్మెల్యే విష్ణుకు ఆశీర్వచనం చేస్తున్న దృశ్యం

దర్శనం చేసుకుంటున్న ఎంఎల్ఎ పార్థసారథి

అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

దసరా శరన్నవరాత్రుల ఏడో రోజు శనివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమిచ్చింది. ఈ నేపథ్యంలో దుర్గమ్మను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. అంతరాలయం దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచన మండపంలో ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారి శేషవస్త్రాన్ని, తీర్థప్రసాదాలను ప్రముఖులు అందుకున్నారు. శాసనసభ్యులు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్, పార్థసారథి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ, సినీ నటి పూనం కౌర్, టిడిపి నాయకురాలు పరిటాల సునీత, విజిలెన్స్ కమిషనర్ జె.సత్యనారాయణ పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో వున్నారు.

దర్శనం చేసుకుంటున్న పూనంకౌర్

శ్రీ కాళహస్తీశ్వర దేవస్థానం నుండి పట్టు వస్త్రాలు, సారె

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో కొలువైయున్న జగన్మాతకు రాష్ట్రంలోని వివిధ దేవాలయాల నుంచి సారె సమర్పించడం ఒక సంప్రదాయం. ఇందులో భాగంగా శనివారం తిరుపతి జిల్లాలోని శ్రీ కాళహస్తీశ్వర దేవస్థాన ప్రతినిధుల బందం ఇంద్రకీలాద్రికి చేరుకొని అమ్మవారికి పట్టు వస్త్రాలు, సారె సమర్పించారు. ప్రతినిధుల బందం అమ్మవారిని దర్శించుకుని వేద పండితుల ఆశీర్వచనం తీసుకుంది.

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న దృశ్యం

ఇంద్రకీలాద్రిపై ఉచిత వైద్య సేవలు

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులకు ఉచిత వైద్య సేవలను అందించేందుకు నగరంలోని డాక్టర్ ఎం.జె.నాయుడు హాస్పటల్ వైద్య బృందం కృషి చేస్తుందని ఆసుపత్రి గౌరవ చైర్మన్ డాక్టర్ వావిలాల రజనీకాంత శర్మ తెలిపారు. ఇంద్రకీలాద్రిపై శనివారం 862 మందికి ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు అవసరమైన వారికి మందులు కూడా అందించినట్లు తెలిపారు. దసరా ఉత్సవాలు తొమ్మిదిరోజుల పాటు ఆసుపత్రి వైద్య బృందం సేవలను అందించనుందని తెలిపారు.

వైద్యసేవలందిస్తున్న దృశ్యం

పోలీసుల అత్యుత్సాహంపై మండిపడ్డ మంత్రి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా ఉత్సవాలలో కొంతమంది పోలీసుల అత్యుత్సాహం ప్రదర్శించటం వల్ల ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా ఉండటమే గాక ఆలయానికి వచ్చే యాత్రికుల మనోభావాలు దెబ్బతింటాయని ఓ మంచి భక్తి వాతావరణంలో అమ్మవారిని దర్శనాలు చేసుకునేవిధంగా పోలీసులు వ్యవహరించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఏర్పాట్లను మంత్రి కొట్టు సత్యనారాయణ పర్యవేక్షించారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, సబ్ కలెక్టర్ తదితర అధికారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అపశృతులు చోటుచేసుకోకుండా ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తే క్షేత్రస్థాయిలో కొందరు పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించటంపై మండిపడ్డారు. కొందరు పోలీసులు తమ వారిని దర్శనాలకు పంపించి, ఇతరుల పట్ల వివక్ష ప్రదర్శించటం సరికాదన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన యాత్రికులకు కనకదుర్గా నగర్‌లో అన్నప్రసాద పంపిణీ చక్కగా జరుగుతుంటే ఓ పోలీస్ అధికారి వాటిని నివారించటం గమనించి తిరిగి అన్నదానం జరిగేలా చేశామన్నారు. విధి నిర్వహణలో ఉన్న దేవస్థానం ఉద్యోగులను అడ్డుకుంటున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, అటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సిపికి సూచిం చారు. రానున్న రెండు రోజులూ యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు, పాలకమండలి సమన్వయంతో ఉత్సవాలను విజయవంతానికి కృషి చేయాలని కోరారు.

మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

అర్చక సభ, పారితోషికాలు అందజేత

వన్‌టౌన్ : దసరా శరన్నవరాత్రుల వేడుకల సందర్భంగా ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ మల్లికార్జున మహా మండపం, ఆరవ అంతస్తులో శనివారం అర్చక సభ జరిగింది. ఈ సభలో వివిధ ప్రాంతాలకు చెందిన 175 మంది అర్చకులకు రూ. 3,500 చొప్పున పారితోషకాలు అందించారు. లడ్డు ప్రసాదాన్ని, అమ్మవారి శేష వస్త్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, ఆలయ పాలక మండల చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో కేఎస్ రామారావు పాల్గొన్నారు.

అర్చకులకు శేషవస్త్రాలు అందజేస్తున్న దృశ్యం

శివతాండవం చేస్తున్న చిన్నారి

అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కనకదుర్గా నగర్‌లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక ఉత్సవాలు అలరిస్తున్నాయి. చిన్నారులు చేస్తున్న కూచిపూడి, భరత నాట్యం, శివుని వేషధారణలో శివాష్టకం వంటి పలు సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి నెట్టెం రాఘురాం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని సీతారాంపురం, యాదవ బజార్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి దేవి శరన్నవరాత్రులు మహోత్సవంలో భాగంగా సరస్వతీదేవిగా కొలువైన జగన్మాత కనకదుర్గమ్మను మూలా నక్షత్రం రోజున అమ్మవారి పూజా కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురాం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం అందుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ అమ్మవారి కపా కటాక్షాలు, ఆశీస్సులు జగ్గయ్యపేట ప్రజలపై ఉండాలి ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు, స్థానిక పదో వార్డ్ కౌన్సిలర్ కన్నెబోయిన

దర్శించుకున నెట్టెం రాఘురాం

అన్నదానం చేస్తున్న దశ్యం

ప్రజాశక్తి - కంచికచర్ల : దసరా ఉత్సవాలను పురస్కరించుకుని కంచిక చర్లలో నవరాత్రి ఉత్సవాలు శనివారం 7వ రోజుకు చేరాయి. జుజ్జూరు రోడ్డులో విశ్వశాంతి మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవతా విగ్రహాన్ని, వసంత కాలనీ, పశువుల ఆసుపత్రి రోడ్డు, హనుమాన్ పట తదితర చోట్ల ఏర్పాటు చేసిన విగ్రహాలను సరస్వతి దేవిగా అలంకరించారు. పశువుల ఆసుపత్రి రోడ్డులో ఏర్పాటు చేసిన విగ్రహానికి నిమ్మతొనలతో పూజలు చేశారు. వసంత కాలనీలో కనకదుర్గ దేవి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జనసేన పార్టీ నాయకురాలు తంబళ్ళపల్లి రమాదేవి ప్రారంభించారు. దేవతా విగ్రహాలు వద్ద రాత్రి సమయంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, పూలతో బతుకమ్మ ఆటలు నిర్వహించారు. స్థానిక మహాలక్ష్మి దేవాలయం, కన్యకా పరమేశ్వరి దేవాలయం, శివాలయం తదితర దేవాలయాల్లో విగ్రహాలను అలంకరించి పూజలు చేశారు. గొట్టుముక్కల, కీసర, పరిటాల, గని ఆత్కూరు, మోగులూరు, తదితర గ్రామాల్లో దేవాలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

మైలవరంలో

ప్రజాశక్తి - మైలవరం : దసరా మహోత్స వాలను పురస్కరించుకొని శనివారం మైలవరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. స్థానిక కోట వెనుక కోట మహాలక్ష్మి ఆలయం, తిరువూరు రోడ్‌లోని శ్రీ పాండురంగ రుక్మిణి సమేత ఆలయం, మోటార్ మెకానిక్ ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారు, నారాయణ థియేటర్ వద్ద కార్ల యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. **నందిగామ :** నందిగామ మండలంలో దేవి శరన్నవ్రత ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. దసరా ఉత్సవాల పురస్కరించుకొని ఏడవ రోజు శనివారం అంబారుపేట శ్రీ సత్యమ్మ అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా, పల్లగిరి గట్టుపై త్రిశక్తి పీఠంలో త్రిమాతలకు మహా చండీ దేవిగా ప్రత్యేక అలంకరణలు విశేష కుంకుమార్చనలు మూలమంత్ర హెూమోలు పూజలు నిర్వహించారు. నందిగామ పట్టణం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సుఖ శ్యామల అమ్మవారు గాయత్రీ దేవిగా, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చక్ర మందిరంలో శ్రీ వాసవి మాత శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా, శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మహాలక్ష్మి దేవి కనకదుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. దసరా మహోత్సవాలను పురస్కరించుకొని అంబారుపేట శ్రీ సత్యమ్మ అమ్మవారి దేవాలయం, కన్యక పరమేశ్వరి దేవాలయములో శనివారం నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .. అనం తరం పట్టణం లోని రెండో వార్డు చెరువు బజార్‌లో నవ చైతన్య యువజన సేవా రాజ్యం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన అమ్మ వారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

దర్శించుకుంటున్న ఎంఎల్ఎ

ప్రజా కోర్టులో బిజెపికి శిక్ష తప్పదు

• సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

మాట్లాడుతున్న నరసింహారావు

ప్రజాశక్తి-గన్నవరం : దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ పేదరికాన్ని పెంచుతున్న బిజెపికి రానున్న ఎన్నికల్లో ప్రజా కోర్టులో ఓటమి తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. శనివారం గన్నవరం మండలం బుద్దవరం, అల్లాపురం పంచాయతీల పరిధిలో అమరజీవి చింతపల్లి పాపారావు వర్ధంతి సందర్భంగా వామపక్షాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అల్లాపురంలో అమరవీరుల స్థూపంపై అవుటపల్లి సాంబయ్య జండా ఎగురవేశారు. పశువుల ఆసుపత్రి వద్ద ఉన్న స్థూపంపై తాటి శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. పామర్తి నగర్ లో మల్లంపల్లి జయమ్మ, కొసరాజు నాగేశ్వరరావు స్థూపం వద్ద కళ్ళం వెంకటేశ్వరరావు, రాజీవ్ కాలనీలో మల్లంపల్లి ఆంజనేయులు, బుద్దవరంలో చింతపల్లి లక్ష్మారాయుడు స్మారక స్థూపం పై మాజీ సర్పంచ్ గండికోట దశరథ రామయ్య జండాలను ఎగురవేశారు. అదేవిధంగా సిపిఐ నాయకులు అమరవీరుల స్తూపాలపై పలుచోట్ల జెండాలు ఎగురవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా బుధవారం లో జరిగిన సభలో వై నరసింహారావు మాట్లాడుతూ.. దేశాన్ని పట్టిపీడిస్తున్న మతోన్మాద బిజెపిని వదిలించుకోవాల్సిన బాధ్యత ప్రజల మీద ఉందన్నారు. మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే భారతదేశం మిగలదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పార్టీ ఓటమి లక్ష్యంగా అన్ని రాజకీయ పార్టీలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. మోడీకి తోకలుగా వ్యవహరిస్తున్న రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు తమ వైఖరిని మార్చుకోకపోతే ప్రజా కోర్టులో వీరు కూడా తగిన మూల్యం చెల్లిస్తారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేయడంతోనే అమరజీవి చింతపల్లి పాపారావుకు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని చెప్పారు. పేదల పక్షాన పోరాటాలు చేసిన చింత పల్లి నేటి యువతరానికి ఆదర్శమన్నారు.సిపిఐ నాయకులు పెద్ది వెంకటరత్నం మాట్లాడుతూ.. చింతపల్లి పాపారావు జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు పెద్ది వాసుదేవరావు, మరియదాసు, తాతబ్బాయి, మిరవ నాగేశ్వరరావు, విజయరావు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో పోలీసు కవాతు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో జనసేన టిడిపి కార్యకర్తల ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా సందర్భంగా వారిపై ఎమ్మెల్యే ఆయన అనుచరులు దాడికి పాల్పడినందుకు నిరసనగా శనివారం బందుకు పిలుపునిచ్చారు. దీనితో పోలీసులు పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ప్రధాని రహదారులన్నీ పోలీసు వలయంలో ఉన్నాయి. కాగా వ్యాపారస్తులు స్వచ్ఛందంగా షాపులను మూసి వేస్తుండగా పోలీసులు కవాతు నిర్వహిస్తూ అవనిగడ్డలో బందు లేదని వ్యాపారస్తులు స్వేచ్ఛగా షాపులు తెలుసుకొని వ్యాపారం చేసుకోవచ్చని ప్రచారం నిర్వహించారు. అయినప్పటికీ కొందరు వ్యాపారస్తులు షాపులను తెరవలేదు. అయితే బాష్పవాయు ప్రయోగించే వజ్రవాహనంతో పోలీసులు కవాతు నిర్వహించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తించారు. మరోవైపు టిడిపి జనసేన పార్టీలకు చెందిన ప్రధాన నాయకులను గృహనిర్బంధం చేయగా జనసేన పార్టీకి చెందిన మండల పార్టీ నాయకుడు గుడివాడ శేషుబాబును అరెస్టు చేసి ఇతర ప్రాంతాలకు తరలించి సాయంత్రం విడుదల చేశారు.

ఘనంగా వంశీ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల నుంచి వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వంశీని కలిసి పుష్ప ముత్యాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ మాజీ డైరెక్టర్ గోపిశెట్టి వీరస్వామి, గోపవరపు గూడెం సర్పంచ్ నల్లూరు వెంకటేశ్వరరావు, యూత్ నాయకులు యర్రంశెట్టి రామాంజనేయులు, వీఆర్వో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అర్జున్ రావు లు ప్రత్యేకంగా తయారు చేయించిన వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ఎమ్మెల్యే వంశీకి బహూకరించారు. దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. గన్నవరం ఎంపీపీ అనగాని రవి ప్రత్యేకంగా తయారు చేయించిన ఆల్బమ్ ను వంశీకి సమర్పించారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు ఫోన్ లను వంశీ అందజేశారు. పలువురికి ఆర్థిక సహాయాలు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు కూడా ఎమ్మెల్యేని కలిశారు. పద్మశాలి సేవా సంఘం నాయకులు ఎమ్మెల్యేని కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. వచ్చే ఎన్నికలలో మీరే గెలు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల అండదండలు, ఆదరాభిమానాలు ఉన్నంతకాలం గన్నవరం గడ్డ పై తాను గెలుస్తూనే ఉంటానన్నారు. కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. కార్యాలయం బయట రహదారిపై వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్ పెద్ద ఎత్తున స్తంభించింది. వాహనాలను క్లియర్ చేయడానికి పోలీసులు నానా అగచాట్లు పడ్డారు.

వంశీకి వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని అందజేస్తున్న గోపిశెట్టి వీరాస్వామి

పెండింగ్ బకాయిలు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్లో ఉపాధ్యాయులకు గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎస్టియు ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి. ఇమ్మానియేల్, రాష్ట్ర కౌన్సిల్ మెం బర్ కొమ్ము ప్రసాద్, సంగ అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

డాక్టర్ను సన్మానిస్తున్న గ్రామ ప్రముఖులు

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి నారాయణరావు నగర్ కాలనీ ఎంపీపీ స్కూలులో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జేసీఐ వారిచే ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. శిబిరాన్ని మోపిదేవి ఎస్ఐ సీహెచ్ పద్మ ప్రారంభించారు. కడపలో పది రూపాయల డాక్టర్గా పేరుగాంచిన డాక్టర్ నూరీపరీ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నూరీపరీ మాట్లాడుతూ పుట్టిన గ్రామంలో పేదలకు వైద్య సేవలు అందించాలనే ఆకాంక్ష నెరవేరిందన్నారు. తన అమ్మమ్మ గ్రామమైన చల్లపల్లిలో నాలుగో తరగతి వరకు, విజయవాడలో హైస్కూల్ విద్య, కళాశాల విద్య అభ్యసించినట్లు తెలిపారు. కడపలో వైద్య విద్య అభ్యసించి అక్కడే ప్రాక్టీస్ ప్రారంభించి, పేదలకు తక్కువ రేటుకు వైద్యం అందించాలనే ఆలోచనతో పది రూపాయల ఆప్ ఫీజుతో ఆసుపత్రి ప్రారంభించి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పేదలకు ఆరోగ్య నియమాలు వివరించారు. శిబిరంలో దాదాపు 240 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. డాక్టర్ నూరీ పరీ చల్లపల్లి వచ్చిన సందర్భంగా పున్నంరాజు వైద్య శిబిరానికి వచ్చి ఆమెను ఘనంగా సత్కరించారు. జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్ నేషనల్ (జేసీఐ) ఎలక్టెడ్ రాష్ట్ర చైర్మన్ కష్ణభాస్కర్, సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం కైతేపల్లి దాస్, సన్ ఫ్లవర్ గ్రూప్ విద్యాసంస్థల చైర్మన్ ఎండీవీఎస్ఆర్ పున్నంరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

సాగునీటి ఇబ్బందుల్లేకుండా చర్యలు : మంత్రి

ప్రజాశక్తి-బంటుమిల్లి : సాగునీటి సమస్యలు పరిష్కారానికి వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, పంటలకు నిత్యం సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఆదేశించారు. బంటుమిల్లి మండలం మల్లేశ్వరంలోని ఇరిగేషన్ బంగ్లాలో జరిగిన ఇరిగేషన్ అధికారులు, నియోజకవర్గ రైతుల కీలక సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో, ఎంపీపీ బంటుమిల్లి ఎంపీపీ వివెల చిన్నబాబు, ఎంపీపీ కూనసాని తాతాజీ, సీనియర్ నాయకులు మలిశెట్టి రాజబాబు, మట్ట నాగబాబు పాల్గొన్నారు.

కెయులో అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయంలో పునాదుల దశలో ఆగిపోయిన బాలికల వసతి గృహం నిర్మాణ పనులు శనివారం పునః ప్రారంభమయ్యాయి. కెయులో భవనాలు నిర్మాణ పనులను పర్యవేక్షించే బాధ్యతను తీసుకున్న ఏపి ఈ డబ్ల్యూ ఐ డి సి అధికారులతో పాటు సదరు నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ తో ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి చొరవ తీసుకుని చర్చించడం తో నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. బాలికల వసతి గృహం కు సంబంధించి బేస్మెంట్ లో మట్టి తోలకం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. అందుకోసం ప్రొక్లైనర్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా విశ్వవిద్యాలయం లోపలకు ప్రవేశించే మార్గం లో ఫుడ్ కోర్టు, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ ల కోసం నిర్మిస్తున్న భవనంలో గోడల నిర్మాణం కోసం కావలసిన సామాగ్రి సిద్ధం చేసిన కాంట్రాక్టర్ పెద్ద సంఖ్యలో కూలీలను ఏర్పాటు చేసి పనులను ప్రారంభించారు. నూతన సంవత్సరం లో అందుబాటులోకి తీసుకు వచ్చేలా ప్రణాళిక రూపొందించినట్లు ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి తెలిపారు.

అన్నదాన వితరణ చేస్తున్న వైజాగ్ డీసీపీ కంచి శ్రీనివాసరావు

యాత్రికులకు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-హనుమాన్జంక్షన్ : విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి గత కొన్ని సంవత్సరాలుగా దూరప్రాంతాల నుండి వచ్చే భవానీ మాలదారుల భక్తులకు అన్నప్రసాద వితరణతో పాటు విశ్రాంతి, వైద్య సేవలందిస్తూ తరించడం అభినందనీయమని వైజాగ్ డీసీపీ కంచి శ్రీనివాసరావు అన్నారు. బొమ్ములూరులో పుట్టగుంట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవానీ భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాలినడకన వచ్చే భక్తులతో ఆయన మాట్లాడుతూ వివరాలు, ఆరోగ్యం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాజమండ్రి అడిషనల్ ఎస్పీ వి.గోపాలకష్ణ కుటుంబ సభ్యులతో కలిసి భవానీ భక్తుల సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నరసింహమూర్తి, ఎస్సై జనార్ధన్ పాల్గొన్నారు.

వడ్డే శోభనాద్రీశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : అన్నం పెట్టే రైతన్నల సమస్యలపై అలుపెరుగని పోరాటంచేస్తున్న మాజీ మంత్రి వడ్డే శోభ నాద్రీశ్వరరావు రైతు బాంధవుడని పలువురు ప్రస్తుతించారు. వడ్డే శోభ నాద్రీశ్వరరావు 81వ జన్మదినం పురస్కరించుకుని శనివారం ఆయన నివాసంలో ఏజీ అండ్ ఎస్ఓఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతుకుటుంబం నుంచి వచ్చిన వడ్డే రైతు సమస్యలు తెలిసిన వాడుగా ఎనిమిది పదుల వయస్సులో కూడా సమస్యల పరిష్కారానికి రైతు సంఘాలతో కలిసి జాతీయ స్థాయిలో పోరాటం చేస్తున్న నిత్యకషీవలుడని మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, బాపిరాజు, వినయ్కుమార్ కొనియాడారు. రాష్ట్రంలో, దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వడ్డే గుర్తు చేశారు. కేంద్రం రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలన సాగుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. సీనియర్ వైద్యురాలు కసూ రితో పాటు పలువురు ప్రముఖులు వడ్డేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

శోభనాద్రీశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

మొదటిపేజీ తరువాయి

'డీజిల్' గోల్‌మాల్

సోనా బోట్లలో రాయితీ డీజిల్ నింపుతారు. సోనా బోట్లకు ఇచ్చిన డీజిల్ రాయితీని స్థానికంగా మరే ఇతర బంకుల్లో ఉపయోగించుకునే అవకాశం లేదు. ఈ బంకు మూతవేయడంతో రాయితీ డీజిల్‌ను కొట్టించుకునే అవకాశం లేక బోటు యజమానులు ఆందోళన చెందుతున్నారు.

సముద్రంలో వేటకు సోనా బోట్లుకు నెలకు సగటున రూ. 5 వేల లీటర్ల డీజిల్ ఆయిల్ ఖర్చవుతుంది. కరోనా తర్వాత కాలంలో కేంద్రం డీజిల్ ఛార్జీలను భారీగా పెంచింది. లీటరు రూ.99కి చేరింది. ఈ క్రమంలోనే సోనా బోట్లకు మూడు వేల లీటర్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై ఇవ్వడం యజమానులకు ఒకింత ఊరట ఇస్తోంది. సోనా బోట్లకు డీజిల్ నింపే ఆయిల్ బంకు మూతపడటంతో బోటు యజమానులు ఆందోళన చెందుతున్నారు.

బంకుకు త్వరలోనే అనుమతులు

శ్రీనివాసరావు, మత్స్యశాఖ జెడి, మచిలీపట్నం

గిలకలదిండి మత్స్యకార సొసైటీ డీజిల్ బంకులో రెండు వేలలీటర్లకుపైగా ఆయిల్ లెక్క తేలాల్సి వుంది. బంకులో పనిచేసే వారి నుంచి రికవరీ చేస్తున్నాం. డీజిల్ బంకు నిర్వహణకు సంబంధించి ప్రాథమిక అనుమతులు మాత్రమే ఉన్నాయి. తుది అనుమతులు తీసుకుంటున్నాం. బోటు యజమానులకు సమస్య లేకుండా మరమ్మతులు పూర్తి చేసి త్వరలోనే బంకును తెరపిస్తాం. రాష్ట్రంలో వంద డీజిల్ బంకుల్లో రాయితీ డీజిల్‌ను బోట్లకు కొట్టించుకోవచ్చు. సోనా బోట్ల యజమానులు ఈ విషయాన్ని గుర్తించాలి. వేటకు బోటు ఇతర ప్రాంతాలకు వెళ్లిన సందర్భాల్లో సమీపంలో ఉన్న బంకుల్లో డీజిల్ కొట్టించుకునే వెసులుబాటు ఉంది.

దసరా ఉత్సవాల్లో సమన్వయ లోపం

ప్రజాశక్తి-విజయవాడ

ఇంద్రకీలాద్రిపై దసరా నవరాత్రి ఉత్సవాలు చివరి దశకు చేరుకున్నాయి. ఈ నెల 15న ప్రారంభమైన ఉత్సవాలు 23 సాయంత్రానికి ముగియనున్నాయి. దుర్గగుడి దసరా నవరాత్రి ఉత్సవాలను రాష్ట్రస్థాయి పండుగగా గుర్తించి జరుపుతున్నా ప్రభుత్వం నుంచి నేటికీ నిధులు మంజూరు కాలేదనే విమర్శ వినిపిస్తుంది. అరకొర పనుల మధ్యనే ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. యాత్రికులకు కనీస సదుపాయాలు పూర్తిస్థాయిలో లేవనే చర్చ జరుగుతుంది. రాబడిపై ఆలోచిస్తున్న దేవాదాయశాఖ, ఆస్థాయిలో యాత్రికులకు సదుపాయాల కల్పనపై దృష్టి లేదని చర్చ లేకపోలేదు. ఎంతో వ్యయప్రయాసాలకోర్చి సుదూరు ప్రాంతాల నుంచి ఆయా తరగతుల ప్రజలతో పాటు చిన్నారులు, వృద్దులు, వికలాంగులు విచ్చేస్తున్నప్పటికీ అనేక ఇబ్బందులు, కష్ట-నష్టాలు ఎదురవుతున్నాయనే భావన యాత్రికుల నుంచి వినిపిస్తుంది. ప్రధానంగా ప్రభుత్వం, పాలకమండలి, ఆయాశాఖల అధికారులు ఇలా ప్రతి స్థాయిలో లోపిస్తున్న సమన్వయం, ఒకరిపై మరొకరు ఆదిపత్యం చలాయించాలనే తత్వం పెరిగిపోతుండటంతో... బయటకు వెల్లడిస్తున్న మార్గదర్శకాలు... ఆచరణలో లోపం జరుగుతుండటంతో యాత్రికులకు తిప్పలు తప్పడం లేదనే విమర్శ బహాటంగా వినిపిస్తుంది. రాష్ట్ర దేవదాయశాఖామంత్రికి, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు మధ్య కొరవడిన సమన్వయం వలన ఉత్సవాల నిర్వహణపై ప్రభావం పడిందనే ప్రచారం జరుగుతుంది. వీరి అనైక్యత దేవ స్థానం పాలకవర్గం, సంబంధిత అధికారుల మధ్య కూడా ప్రభావం చూపుతుండటంతో చివరకు సందర్శకులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. అంతేగాక రెవెన్యూ వర్సెస్ పోలీసు అన్నట్లుగా తయారయింది. యాత్రికులతో ఎంతో సమయమనం పాటించాల్సిన పోలీసు అధికారులు అతిఉత్సాహం చూపిస్తూ దుడుకుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ప్రతి చోటా అన్నింటికీ తామే అన్నట్లుగా వ్యవహరిస్తున్న పోలీసుల వ్యవహార్శైలిపై స్వయంగా రాష్ట్ర దేవాదాయశాఖామంత్రే శనివారం దేవ స్థానంపైన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం బాహాటంగానే మీడియా దృష్టిలో పడటం చర్చకు దారి తీసింది. 'విధుల్లో అతి ఉత్సాహం పనికి రాదు... ఎవరెవరి పరిధిలో వారు ఉంటే మంచిది' ఇలాగయితే నగర సి.పికి ఫిర్యాదు చేయాల్సి వస్తోందని ఒక పోలీసు అధికారి వ్యవహార్శైలి పట్ల స్వయంగా మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేయడం గమనార్హం. దర్శనం కోసం రూ.500 టికెట్ తీసుకొని దర్శనం కోసం నిరీక్షిస్తూ క్యూలైన్లలో ఉంటే...తమను పంపించకుండా... వివిఐపిల వెంట పదులు సంఖ్యలో గుంపుగా వస్తూ తమ క్యూలైన్లలోకి జొరబడుతుంటే చూస్తూ ఊరుకుంటున్నారంటూ సందర్శకులు అధికారులపై నిత్యం ఏదో ఒక సందర్భంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి సర్వసాధారణమైంది. దేవస్థానం దిగువన, ఆయా ఘాట్స్ తదితర 25 ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతున్న రోజువారీ శానిటేషన్ కార్మికులు పెద్ద ఎత్తున శ్రమ దోపిడీకి గురికావడమే గాక, కనీస వసతి లేక తీవ్రమైన ఇబ్బందులకు గురిఅవున్నా పట్టించుకునే పరిస్థితి లేకుండాపోయిందని కార్మికులు మండిపడుతున్నారు. కార్మికుల వేతనాలు, పని గంటలు సదరు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యానికి వదిలేశారనే చర్చ జరుగుతుంది. ఎఫ్ఆర్ఎస్ మస్టర్ విధానాన్ని అరకొరగానే అమలు చేస్తూ... కార్మికులను ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పని చేయించుకుంటూ ... రెండు షిఫ్ట్‌లకు వెయ్యి రూపాయలు ఇవ్వాల్సిన కూలి కేవలం రూ. 450-500 మాత్రమే ఇస్తున్నట్లు కార్మికులు తెలుపుతున్నారు. ఈ దసరా ఉత్సవాల శానిటేషన్ నిర్వహణకు రూ. 36 లక్షలు వెచ్చిస్తున్నట్లు విఎంసి అధికారులు వివరిస్తుంటే..శ్రమ చేస్తున్న కార్మికులకు సగం డబ్బులు, మిగిలిన డబ్బులు కాంట్రాక్టర్, ప్రజాప్రతినిధులు తదితర ఆయా స్థాయిల్లో పంచుకుంటారనే విమర్శ విఎంసిలో బహాటంగానే వినిపిస్తుంది. తాత్కాలిక మరుగుదొడ్లు, ప్యాచ్ వర్క్‌లకు అన్నింటికీ కలుపుకొని విఎంసి జనరల్ నిధుల నుంచి దాదాపుగా 60 నుంచి 70 లక్షల వరకు వెచ్చిస్తున్నా...ఈ పనుల్లో అడుగడుగునా అవినీతి భారీ స్థాయిలో నడుస్తుందనే చర్చ విఎంసి ఉద్యోగుల్లో లేకపోలేదు. ఉత్సవాల శాంతిభద్రతల పరిరక్షణకు వివిధ స్థాయిల్లోని 6,044 మందిని పోలీసు ఫోర్స్‌ను ఏర్పాటు చేసినా అందరూ దేవస్థానానికే పరిమితం అయ్యారు తప్ప...దుర్గగుడి దిగువన, దాని పరిసర ప్రాంతాలు, కృష్ణలంక హైవే, ఇతర ప్రధాన రహదారుల్లో అడుగడుగునా ట్రాఫిక్ స్తంభిస్తూ పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అందుబాటులో పోలీసులు లేరనే విమర్శ లేకపోలేదు. స్నానాలు చేసేందుకు సరైన నీటి వసతి లేక ... ఘాట్స్, ఇతర ప్రాంతాలు చాలీ చాలనీ జల్లు స్నానానికే పరిమితం కావాల్సి వస్తుందని, దీనికి కూడా సరైన ఏర్పాట్లు చేయలేదని యాత్రికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తలనీలాలు ఇచ్చే కేశఖండనశాలల దగ్గర టికెట్‌కు మించి అదనంగా వసూలు చేస్తున్నా పట్టించుకునే నాథుడు ఉండటం లేదని చర్చ జరుగుతుంది. దుర్గగుడి, దాని పరిసర ప్రాంతాలు, కృష్ణలంక హైవే తదితర ఏరియాల్లో ట్రాఫిక్ ఆంక్షలు తీవ్రంగా ఉండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరపాలక సంస్థ పాలకవర్గం, వారి కుటుంబ సభ్యులు, వారి బంధువులను దుర్గగుడిపైకి తరలింపు కోసం ఏర్పాటు చేసిన ఆరు కార్ల నిర్వహణకయ్యే వ్యయభారం తడిచిమోపెడవుతుందనే చర్చ పాలకవర్గం, ఉద్యోగుల్లో నడుస్తుంది.

వీక్షణం

ఈ చలానా కుంభకోణంపై సమగ్ర విచారణ

ఆటో కార్మికుల సమావేశంలో బాబూరావు డిమాండ్

ఆటో కార్మికులతో మాట్లాడుతున్న బాబూరావు

ప్రజాశక్తి-విజయవాడ

పోలీస్ ఈ చలానాలలో చోటుచేసుకున్న రూ.36 కోట్ల భారీ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించి, నిందితులను కఠినంగా శిక్షించడంతో పాటు డబ్బును రికవరీ చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. శనివారం విజయవాడలోని పలు ఆటో స్టాండ్‌లలో సిపిఎం, సిఐటియు నేతలు ఆటో కార్మికులను కలుసుకొని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ద్విచక్ర వాహనదారులతోనూ చర్చించారు. పెనాల్టీలు, వేధింపులపై పలు అంశాలను కార్మికులు నేతల దష్టికి తెచ్చారు. చిన్న ,చిన్న కారణాలతో భారీగా పెనాల్టీలు విధిస్తున్నారని వారు వాపోయారు. పెనాల్టీలకు తోడు జైలు శిక్ష కూడా వేస్తున్నారని కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ పోలీసు ఈ చలానాలలో చోటు చేసుకున్న భారీ కుంభకోణానికి రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత సమాధానం చెప్పాలన్నారు. ఆటో, మోటార్ కార్మికులు, ద్విచక్ర వాహనదారులను పోలీసు, రవాణా శాఖలు పీడించి భారీగా పెనాల్టీలు విధిస్తున్నాయన్నారు. ప్రజలను కొల్లగొట్టి వసూలు చేసిన సొమ్ము రూ.36 కోట్లకు పైగా ప్రైవేటు సంస్థ గత ఆరు సంవత్సరాల నుండి దిగమింగటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. మీడియాలో వార్తలు వచ్చే వరకు ప్రభుత్వం, పోలీస్ శాఖ ఈ కుంభకోణాన్ని గోప్యంగా ఉంచటం పలు అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో చేసుకున్న ఒప్పందం, గత నాలుగున్నరేళ్ళుగా వైసీపీ ప్రభుత్వంలోను కొనసాగిందన్నారు. సంవత్సరాలుగా సాగుతున్న ఈ అవినీతిని ప్రభుత్వం ఎందుకు గుర్తించలేకపోయిందని, ఎందుకు మొద్దు నిద్రలో ఉందని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారుల పాత్ర లేకుండా ఇంత దీర్ఘకాలం అవినీతి సాగుతుందా? అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందని అన్నారు. కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిన వారిని ఇప్పటికీ అరెస్టు చేయకపోవడం శోచనీయమని అన్నారు. అవకతవకలు, కుంభకోణం వెల్లడైన నేపథ్యంలో ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న పెనాల్టీలను పూర్తిగా రద్దు చేయాలని, అవినీతికి పాల్పడిన డబ్బును రికవరీ చేయాలన్నారు. పెనాల్టీలను నియంత్రించాలని, అడ్డగోలు వేధింపులు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ కమిటీ అధ్యక్షులు కె దుర్గారావు, ఆటో కార్మిక సంఘం నేతలు డి.కాళేశ్వరరావు, వై.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ విజయవాడ II అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 563/2022 ఓ.యస్. 2027/2022
మట్టా శ్రీనివాసరావు .... పిటీషనరు (వాది
అండ్
కె.పోతురాజు ... రెస్పాండెంట్ (ప్రతివాది)
టు,
కొసరాజు పోతురాజు, తండ్రి వీరరాఘవయ్య, డోర్ నెం.1-163, చాగంటిపాడు, ఉంగుటూరు మండలం.
పై నెంబరు పిటీషను యీ రెస్పాండెంటు హాజరు నిమిత్తం ది.31-10-2023కు వాయిదా అయివున్నది. కావున వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలున్నచో తెలుపుకొన గలరు. లేనిచో పరోక్షములో తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
ఎం.బసవారెడ్డి,
అడ్వకేటు, సూర్యారావుపేట,
విజయవాడ - 520002.

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
E.P.NO.28/2023 in O.S.NO.437/2013
Between:
Rachamalla Nageswara Rao @ Nagaiah (died) and 4 others ... DHR's
AND
Kasturi Koteswara Rao @ Double Naidu ... JDR
JDR: Kasturi Koteswara Rao @ Double Naidu, S/o. Late Anjaiah, Hindu, aged 61 years, residing at Enikepadu, Vijayawada Rural, Krishna Dist.
పై నెంబరు ఇ.పి.ను DHR Rachamalla Nageswara Rao (died) and 4 others, JDR పై ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో జేడీఆర్‌కి సమన్లు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది. 31-10-2023 నకు వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం గం.10.30 ని.లకు జేడీఆర్ గానీ వారి తరపున అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకోనవలెను. లేనియెడల ఇ.పి. మీ పై కోర్టు వారిచే పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 31-10-2023
/// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ///
మహమ్మద్ ఆరీఫ్
విజయవాడ డిహెచ్ఆర్ తరపు న్యాయవాది
ది.21-10-2023 మాచవరం, విజయవాడ-4

లింకు డాక్యుమెంట్స్ పోయింది
ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఆనం గంగిరెడ్డి తండ్రి కోటిరెడ్డి మరియు వల్లపుదాసు వెంకటేశ్వర్లు తండ్రి సత్యం చిట్యాల గ్రామానికి చెందిన ఎ.1.58 సెంట్లు మరియు ఎ.1.41 సెంట్లులో, మొత్తం ఎ.2.99సెంట్లు భూమి కలదు.విస్తీర్ణంలో భాగంగా ఎ.1.58 సెంట్లులో ఎ.1-1 1/2 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. చిట్యాల గ్రామ రెవెన్యూ పరిధిలో 16/2 మరియు 17/1లో జగ్గయ్యపేట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ చేయబడింది. డాక్యుమెంట్స్ నెంబర్ 1763/ 1995, 16/2లో డాక్యుమెంట్ నెంబర్ 3460/2020 కలదు. చిట్యాల గ్రామం నుండి వత్సవాయి బైకుపై వెళ్తుండగా వారివి లింకు డాక్యుమెంట్స్ పోయినవి. దొరికిన వారు క్రింది అడ్రస్కు తెచ్చి ఇవ్వగలరు.
ఇట్లు
దుడ్డు శ్రీనివాసరావు, తండ్రి రాములు
చిట్యాల గ్రామం పోస్టు, వత్సవాయి మండలం,
ఎన్టీఆర్ జిల్లా. ఫోన్ నెం: 9948790832.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: AT SATTUPALLI
O.S. No. 171 OF 2015
BETWEEN:
Andhra Bank(UBI), Madhira Branch,
Rep. by its Branch Manager.... Plaintiff
"AND"
Devarasetti Pullarao and others
... Defendants
NOTICE
To
Devarasetti Pullarao s/o. Seetharamulu
R/o Lingagudem Vill, Penuganchiprolu
Mandal, NTR Dist.
The plaintiff herein had filed the above suit against you before this Hon'ble court for recovery of money, the above case is posted to 31-10-2023 for your appearance. for suit notice along with Interlocutory applications, That you are hereby require to be attend either in person or through an advocate on 31-10-2023 at 10.30A.M before this Hon'ble court. Otherwise the matter will be heard and decided ex-parte/as per procedure.
(By order of the Hon'ble court)
K.PANDU RANGA RAO
Advocate, Khammam.

గౌరవనీయ 15వ అదనపు జిల్లా జడ్జి నూజివీడు వారి కోర్టులో
ఐ.ఎ.నెం.401/2018, ఇన్ ఎ.యస్.నెం. /2018
బిట్వీన్:
1) సింగవరపు ఏసురత్నమ్మ
2) సింగవరపు సర్వేశ్వరరావు
...పిటీషనర్లు /అప్పిలెంట్స్
మరియు
1) జాలా హెబ్సిబా
2) తాడికొండ ధనలక్ష్మి **...రెస్పాండెంట్లు**
టూ: 2వ రెస్పాండెంట్:
తాడికొండ ధనలక్ష్మీ, భర్త: విలియం, హిందూ, వయస్సు 65 సం।।లు, నివాసం: పొల్వేట, హెచ్/ఓ, భాస్కరరావుపేట, కలిదిండి మండలం, కృష్ణాజిల్లా, ప్రస్తుతం ప్రత్తిపాటి వెంకటేశ్వరరావు అనే పుట్రేల వెంకటేశ్వరరావు, శాంతి నగర్, తిరువూరు గ్రామం, తిరువూరు మండలం. ఎన్.టి.ఆర్.జిల్లా.
పై నెంబరు ఐ.ఎ.,లో 2వ రెస్పాండెంట్ అయిన మీరు పైన పేర్కొనిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గానూ వాయిదా **ది. 20-11-2023 వ తేదిన వున్నది.** సదరు తేదిన ఉదయం 10:30 ని।।లకు మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారాగానీ శ్రీ కోర్టు వారి ఎదటు హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపు కొనగలరు. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించుదురు.
నూజివీడు, **కె.జె.డిక్సన్**
21-10-23. పిటీషనర్స్ తరపు న్యాయవాది.

In The Court Of The Hon'ble Principal District Judge :: Eluru
M.V.O.P.No. 131/2023
Between:
Smt. Gudla Santha Kumari and 2 Others
...Petitioners
AND
Sri. Sola Venkata Rama Durga Madhu and 2 Others ***...Respondents***
పై నెంబరు పిటీషనులో ఆర్2 అయిన Sri Sola Venkata Rama Durga Madhu, S/o. Apparao, R/o.D.No. 24-1-15A, Kotilingamvari Street, Vijayawada, Krishna Dist., అను వారికి నోటీసుల అమలు కొరకు **ది.27-10-2023న వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం।। 10:30 ని।।లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమున సంగతులు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
E.SRINIVASA BABU
ఏలూరు, Advocate, Eluru.
21-10-23. Phone: 08812-239498

'అమ్రితసాయి'లో 39 మంది ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 39 మంది విద్యార్థులు అనంతపురానికి చెందిన కిమ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ శనివారం తెలిపారు. కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులు కళాశాల బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో 39 మందిని కంపెనీ తరుపున ట్రైనీ గ్రాడ్యుయేట్ ఇంజనీర్లుగా ఎంపిక చేసి 2.46 లక్షల వార్షిక వేతనం నిర్ణయించి వారికి నియామక ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి అవకాశాలు సాధించిన విద్యార్థులను సెక్రటరీ కరెస్పాండెంట్ కె . రామ్మోహన రావు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి, ప్లేస్మెంట్ కోర్డినేటర్ బి.రామారావు, అధ్యాపకులు అభినందించారు.

బ్రోచర్ ఆవిష్కరణ

జగ్గయ్యపేట : పట్టణంలోని ఆర్టీసీ కాలనీ రోడ్డులో పెనుగంచిప్రోలు మాజీ మండల పార్టీ అధ్యక్షులు పుట్ల నాగేశ్వరరావు, నాగమణి ఏర్పాటు చేసిన పుట్ల కన్స్ట్రక్షన్ గ్రీన్ అవెన్యూ బ్రోచర్‌ను శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను, ఆయన సతీమణి సామినేని విమలభాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఆర్‌డిఏ పరిధిలో గ్రీన్ అవెన్యూ పుట్ల కన్స్ట్రక్షన్స్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వార్డు కౌన్సిలర్ పూసల పుల్లారావు, పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్పాపుడి గాంధీ, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు పెంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓరియంట్ ఎలక్ట్రిక్ ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : దీపావళి పండుగ సందర్భంగా ఓరియంట్ ఎలక్ట్రిక్ ఆధ్వర్యంలో సరికొత్తగా జాయ్ ఫెస్టివ్ లైట్లను మార్కెట్‌లోకి తీసుకువచ్చినట్లు సంస్థ సిటీ ప్రతినిధి ఈశ్వర్ తెలిపారు. నగరంలోని ఓరియంట్ ఎలక్ట్రిక్ షోరూమ్‌లో నూతన ఉత్పత్తులను ఆవిష్కరించారు. ఓరియంట్ జాయ్‌లైట్ పండుగ లైట్లు, ఏపోటకైనా ప్రకాశించే వెలుగు, వేడుకలను ఆనందంగా జరుపుకునేందుకు రూపొందించినట్లు తెలిపారు. ఇందులో దియా కర్టెన్, స్టార్ కర్టెన్, బాల్ కర్టెన్, స్వస్తిక్, రోజరీ, ఫిక్సస్ స్ట్రింగ్ లైట్, రోప్ లైట్ ఉన్నాయని తెలిపారు.

రూ.15 లక్షలతో మీటింగ్ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల : మాతృభూమికి దాతలు చేసిన సహకారం మరువలేనిదని తరతరాలు గుర్తించుకునే విధంగా హాస్పటల్ నిర్మాణానికి కృషి చేసిన కొల్లిపర వెంకటేశ్వర రావు, కొల్లిపర రామచంద్రరావు అభినందనీయులని కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మమత అన్నారు. శనివారం పమిడముక్కల మండలంలోని కపిలేశ్వరపురం ప్రాథమిక కేంద్రం ఆవరణలో 15 లక్షల రూపాయలతో మీటింగ్ హాలు కట్టించిన సందర్భంగా ప్రారంభోత్సవం జరిపారు. కపిలేశ్వరపురం మాతభూమి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో దాతలు కొల్లిపర వెంకటేశ్వరరావు, రామచంద్రరావు మాట్లాడుతూ కపిలేశ్వరపురం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వైద్య సేవలు అందించడానికి 2017 సంవత్సరంలో అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి

మాట్లాడుతున్న దాతలు

కామినేని శ్రీనివాస్ తో 75 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టామని తెలిపారు. కరోనా టైంలో కూడా వైద్య సిబ్బందిని సేవలందించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ పుట్టినరోజు వేడుకలు శనివారం బాపులపాడు మండలం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు నక్క గాంధీ, కన్వీనర్ అవిర్నేని శేషగిరిరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి ఎమ్మెల్యే వంశీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నక్కగాంధీ, అవిర్నేని శేషగిరిరావు, ఎంపీపీ నగేష్, ఎర్రంశెట్టి రామాంజనేయులు వంశీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని, సర్పంచ్ సరిపల్లి కమలాబాయి, బాపులపాడు పిఎసిఎస్ అధ్యక్షులు దయ్యాల విజయ నాయుడు, తిప్పనగుంట పిఎసిఎస్ అధ్యక్షులు మూల్పూరి ప్రభుకాంత్ పాల్గొన్నారు.

వైయస్సార్ బీమా అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మృతుల కుటుంబా లకు వైఎస్ఆర్ బీమా పథకం ఆసరాగా నిలుస్తోందని రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణం లోని 25వ వార్డు కొలింబజార్‌కు చెందిన యాదాల ప్రవీణ్ ఇటీవల ప్రమాదంలో మతి చెందారు. వెంటనే ఆ కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేల రూపాయల వైఎస్సార్ బీమా పథకంలో మంజూరు చేశారు. అనంతరం మిగిలిన రూ.4.90 లక్షల మంజూరు పత్రాన్ని శనివారం మతుని భార్యకు ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను అందజేశారు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, తన్నీరు నాగేంద్ర, నాయకులు జంగాల వాసు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి - చందర్లపాడు : మండలంలోని పున్నవల్లి రైతు ఉత్పాదక సంఘం భవనంలో డాక్టర్ కె.ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ చే సమగ్ర వ్యవసాయ విధానాలు, ప్రస్తుత పరిస్థితిలో వివిధ పంటల్లో బెట్ట పరిస్థితుల్లో వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్.ఎస్.కష్టంరాజు మాట్లాడుతూ రైతుల ఆదాయం రెట్టింపు పంటలతో పాటు పశువులు, పెరటి కోళ్ల పెంపకం, పంట మొక్కలతో పాటు కాయగూరలు, పండ్ల తోటల పెంపకం మొదలైన వాటిని పెంచడం వల్ల రైతులకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ఇదే కార్యక్రమంలో డాక్టర్ పి.ఎస్.శివప్రసాద్, సస్య పోషణ విభాగం అధికారి మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణ కోసం రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు రైజోబియం అజోల్లమ్ ట్రైకోడెర్మా సుడోమోనాస్ వాటి వాడకం వల్ల నేల ఆరోగ్యంగా ఉంటుందని నేల యొక్క ఆరోగ్య పరిరక్షణ అనేది మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కేవీకే అయినటువంటి డాక్టర్. ఐ.వెంకటరెడ్డి, పున్నవల్లి రైతు ఉత్పాదక సంఘం సభ్యులు, రైతులు రైతులు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

పొలాల వివరాలను ఇరిగేషన్ డిఈకి వివరిస్తున్న ప్రభాకర్ రావు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కృష్ణాజిల్లా నీటిపారుదల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ డిజే ప్రసాద్‌బాబు మండలంలోని వడ్లమన్నాడు వరి పంట భూములకు శనివారం పరిశీలించారు. నీటి ఎద్దడి గురించి నీటి లభ్యత గురించి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు పెన్నేరు ప్రభాకర్ రావుతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డి ఈ సూర్య భరత్ ,ఏ ఈ రాజ్యలక్ష్మి ,ఆ డపా గోపాలకృష్ణ,రైతులు పాల్గొన్నారు.

బోళ్లపాడులో 'ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి ఉయ్యూరు : బోళ్లపాడులో శనివారం ఆరోగ్య సురక్ష శిబిరాన్ని డీఎంహెచ్ఓ గీతాబాయి, ఎమ్మెల్యే కేపీ సారథి పరిశీలించారు. శిబిరంలో అందుతున్న వైద్యసేవలు, వైద్యపరీక్షల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో విమాదేవి ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గన్నవరం : ఉంగుటూరు మండలంలోని మానికొండ గ్రామంలో గల మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎండిఒ జి.ఎస్.వి శేషగిరిరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీరంకి కుసుమ, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గోగినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

గోగినేనిపాలెం పాఠశాల విద్యార్థినికి ప్రశంసలు

ప్రజాశక్తి-ఘంటసాల : పరీక్షా పే చర్చ కార్యక్రమంలో విలువైన అభిప్రాయాలన తెలియజేసినందుకు ఘంటసాల మండల పరిధిలోని గోగినేనిపాలెం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కోనేరు వల్లి కుమారికి శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ నుంచి ప్రశంసలు అందాయి. విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయం, ఒత్తిడిని నివారించేందుకు ప్రధాని మోడీ ఈ ఏడాది జనవరి 27న 'పరీక్ష పే' చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానితో విద్యార్థిని ఆనాటి ప్రధానోపాధ్యాయులు పి.ప్రభాకర్ బాబు ద్వారా తన ఆలోచనలను ప్రధానితో పంచుకున్నారు. దీంతో విద్యార్థినికి ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి అభినందన పత్రం అందింది. విద్యార్థికి ప్రశంస పత్రం అందడంతో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు తోటి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

యుటిఎఫ్ దీక్షకు సంఘీభావం

ప్రజాశక్తి-ఉయ్యూరు : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వ ఆంక్షలు నిర్బంధాల మధ్య ఓపిఎస్ అమలు సాధనకై పోరాటం చేస్తున్న ఉద్యోగ సంఘాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు అన్నారు. ఉయ్యూరులోని శ్రామిక భవనంలో ఏర్పాటుచేసిన యుటిఎఫ్ నిరాహార దీక్షకు సంఘీభావంగా ఆయన మాట్లాడారు. జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు కే శివ నాగేంద్రం, యుటిఎఫ్ తోట్లవల్లూరు, పమిడిముక్కల, కంకిపాడు, ఉయ్యూరు మండలాల ఉద్యోగ సంఘ నాయకులు పివి రమణ, ఎం శ్రీనివాసరావు, సిహెచ్ మైథిలి, ఎం విజయశ్రీ, బి హేమ కుమారి, పి అనూష, వి సునీత, అబ్దుల్ హబీబ్, వి ఇమ్మానుయేల్, సిపిఎం పట్టణ కార్యదర్శి బి రాజేష్, సిఐటియు మండల కార్యదర్శి సజ్జా బాలగంగాధర తిలక్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తెల్లాకుల బాజీ బాబు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు కె కొండబాబు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు

ఆలయాల్లో యాత్రికుల సందడి

గుడ్లవల్లేరు మండలం కొండాలమ్మ ఆలయంలో హోమం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామములో వెంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రులలో భాగంగా శనివారం అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవిగా అలంకరణ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీ అమ్మవారికి అభిషేకం అనంతరం శ్రీ అమ్మవారికి నిత్యార్చన, సహస్ర కుంకుమార్చన, కుజ దోష పరిహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వైసిపి నాయకులు గొర్ల శ్రీ నివాసరావు దంపతులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు శేషం వీర వెంకట కృష్ణ మూర్తి దంపతులు మరియు సభ్యులు పామర్తి వెంకట స్వామి దంపతులు, వల్లూరు వెంకటరావు , బాడిగ లీలా సౌజన్య , నారేపాలెం వెంకట నిర్మల పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ప్రజాశక్తి-గన్నవరం : పాత గన్నవరం లోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు లలిత త్రిపుర సుందరి గా దర్శనమిచ్చారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. 700 అందుకే అన్న సమారాధన గావించారు. ఆలయ నిర్వహకులు శ్రీధర్ రావు ఏర్పాట్లు చేశారు. ప్రజాశక్తి-ఉయ్యూరు : శ్రీజగదాంబ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారిని గాయత్రీదేవిగా అలంకరించారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చన చేశారు. వేకువ జామునుండి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజాశక్తి-గుడివాడ : విజయదశమిని పురస్కరించుకుని దేవి శరన్నవరాత్ర మహోత్సవాలు 7వ రోజు శనివారం అమ్మవారు పలు దేవాలయాలలో శ్రీరాజరాజేశ్వరీదేవి రూపాలలో దర్శన మిచ్చారు.. స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలల్లో భాగంగా అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీదేవి అవతారంలో దర్శిన మిచ్చారు. అలాగే స్థానిక గౌరీశంకరపురంలో వేంచేసి యున్న శ్రీ గౌరీశంకర స్వామి వారి దేవస్థానములో శ్రీరాజరాజేశ్వరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానము అభివృద్ధి కమిటి చైర్మన్ పంచకర్ల వెంకట్, సభ్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి షణ్ముగం నటరాజన్, భక్తులు పాల్గొన్నారు.

క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభం

జ్యోతి ప్రజ్వలన చేసి ప్రాపర్టీ షో ప్రారంభిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నిర్మాణ రంగానికి సంబంధించి బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. విజయవాడ క్రెడాయ్ (కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ అధారిటీ) విజయవాడ ఛాప్టర్ ఆధ్వర్యంలో నగరంలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన ప్రాపర్టీ షోను శనివారం ఉదయం మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ ద్వారా పట్టణీకరణ, పట్టణాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు నేడు ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కావాలని కోరుకుంటున్నారని అటువంటి సొంత ఇంటి నిర్మాణానికి క్రెడాయ్ వంటి సంస్థలు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్మాణాలను కట్టించి అందిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరికీ సొంత ఇంటికి అందించాలనే లక్ష్యంతో క్రెడాయ్ సంస్థ బిల్డర్లు, రియల్ ఎస్టేట్ సంస్థలను ఒకే చోటకు తీసుకువచ్చి ప్రాపర్టీ షో నిర్వహించి అందరికీ సహకారం అందిస్తుందన్నారు. అంతేకాకుండా బ్యాంకులు కూడా స్టాల్స్‌ను ఏర్పాటుచేసి ఇల్లును కావాలనుకునే వారికి లోన్ సదుపాయం కూడా కల్పిస్తుందని ఈ సందర్భంగా క్రెడాయ్ విజయవాడ ఛాప్టర్ బృందానికి అభినందనలు తెలిపారు. క్రెడాయ్ సంస్థ తన దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చిందని వాటిని పరిష్కరిస్తానని అన్నారు. క్రెడాయ్ నేషనల్ జనరల్ సెక్రటరీ జి.రామిరెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 230 నగరాల్లో, 21 రాష్ట్రాల్లో, 13500 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. ప్రతి ఏటా నేషనల్ లెవన్‌లో అంతర్జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని గత ఏడాది ఈజిప్టులో నిర్వహించామని మంచి స్పందన

ప్రాపర్టీ షోను ప్రారంభిస్తున్న మంత్రి, అవినాష్

లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, విజయవాడ తూర్పు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్, క్రెడాయ్ ఎపి అధ్యక్షులు వై.వి.రమణారావు, క్రెడాయ్ ఎపి జనరల్ సెక్రటరీ బాయన శ్రీనివాస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం మనీష్ కుమార్, కె.రమేష్ అంకినీడు పాల్గొనగా తొలుత క్రెడాయ్ విజయవాడ ఛాప్టర్ అధ్యక్షులు దాసరి రాంబాబు స్వాగతం పలుకగా విజయవాడ ఛాప్టర్ కార్యదర్శి వి.శ్రీదర్, తుమ్మల వంశీకృష్ణ, సి.హెచ్.సతీష్, కె.రఘురాం, జి.ఎస్. సాయిరాం పాల్గొన్నారు.

ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యూయలరీ ప్రదర్శన

జ్యూయలరీని ప్రదర్శిస్తున్న మహిళలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌లో ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యూయలరీని ప్రారంభించినట్లు షోరూమ్ హెడ్ నిఖిల్ చంద్రన్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని మలబార్ షోరూమ్ నందు శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి 29వ తేదీ వరకు జ్యూయలరీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. భారతీయ ప్రాచీన సంప్రదాయ ఆభరణాలతో పాటు చిన్నారుల కోసం ప్రత్యేకంగా స్టార్లెట్ పిల్లల ఆభరణాలు కూడా ఉంటాయన్నారు. అలాగే 22 క్యారెట్ల పాత బంగారం మార్పిడిపై జిరో శాతం తగ్గింపు ఉంటుందన్నారు. మలబార్ సంస్థ వ్యాపారంతో పాలు పలు సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఆరోగ్యం, ఉచిత విద్య, నిరుపేదలకు గృహ నిర్మాణం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి పలు సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంనలో పలువురు కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

24 నుండి చెస్ ర్యాంకింగ్ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విజయవాడ చెస్ అసోసియేషన్ – ఆంధ్ర చెస్ అసోసియేషన్ సహకారంలో ఈనెల 24వ తేదీన నగరంలోని అమ్మన ఎస్టేట్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలను నిర్వహించనున్నట్లు విజయవాడ చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు డాక్టర్ ఎం.డి.అక్బర్‌భాషా,మందుల రాజీవ్ తెలిపారు. గవర్నరుపేటలోని అమ్మన ఎస్టేట్‌లో గల చెస్ అసోసియేషన్ నందు శనివారం చెస్ పోటీలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. పోటీలు అండర్ –6, అండర్ –8, అండర్ –10, అండర్ –12, అండర్ –14, అండర్ –16 విభాగాలలో పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ పోటీలకు అన్ని జిల్లాల నుండి సుమారు 200 మందికిపైగా క్రీడాకారులు పాల్గొంటారన్నారు.

సిఎంను కలిసిన కేసరి నాగమణి కృష్ణా రెడ్డి

సిఎంను కలిసిన కేసరి నాగమణి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. 20వ తేదీ దుర్గమ్మ జన్మ నక్షత్రం రోజు దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించేందుకు వచ్చిన సిఎంను దుర్గగుడి పాలక మండలి సభ్యురాలు కేసరి నాగమణి, ఎనీఆర్ జిల్లా గ్రీవెన్స్ సెల్ ప్రెసిడెంట్, జెసిఎస్ కన్వీనర్ కేసరి కృష్ణారెడ్డిమోహన్ కలిశారు. పాలకమండలి సభ్యురాలుగా తనకు అవకాశం కల్పించినందుకు కేసరి నాగమణి, కేసరి కృష్ణారెడ్డి సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.